ప్రజా న్యూస్ నెట్‌వర్క్
|| నిజం.. సమాజం.. ప్రజా కోసం.. || తెలుగు దినపత్రిక ||
బుధవారం 16-09-2026

మొదటి పేజి తరువాయి

## తెలుగు రాష్ట్రాలకు కేంద్రం భారీ కానుక..
# అదనంగా 5 లక్షల ఇళ్లు మంజూరు

ఇళ్లు లేని పేద కుటుంబాలకు ప్రయోజనం కలగనుంది. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో అర్హత ఉన్న కుటుంబాలు సొంతింటి నిర్మాణానికి కేంద్రం అందించే సాయాన్ని పొందే అవకాశం ఉంటుంది. ఇప్పటికే తెలుగు రాష్ట్రాలకు ప్రధానమంత్రి ఆవాస్ యోజన కింద భారీగా ఇళ్లను కేటాయించిన కేంద్రం.. తాజాగా మరో 5 లక్షల ఇళ్లకు ఆమోదం తెలిపింది. కొత్త కేటాయింపులతో మరింత మంది నిరుపేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరే అవకాశం ఉంది. త్వరలో జిల్లాల వారీగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ ప్రారంభం కానుంది. అర్హతలు, ఎంపిక విధానం, లబ్ధిదారుల జాబితాకు సంబంధించిన వివరాలను సంబంధిత అధికారులు వెల్లడించనున్నారు. అర్హత ఉన్న కుటుంబాలు ప్రభుత్వ ప్రకటనలపై దృష్టి పెట్టాలని అధికారులు సూచిస్తున్నారు.

# ఆళ్ల నాని మృతి పట్ల జగన్ తీవ్ర దిగ్భ్రాంతి

తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. విశాఖపట్నంలోని తన నివాసంలో ఆళ్ల నాని హఠాన్మరణం చెందారన్న వార్త తనను తీవ్రంగా కలచివేసిందని ఆయన తెలిపారు. నాని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్టసమయంలో వారికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. ఆళ్ల నాని ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. శాసనమండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ... ఆళ్ల నాని మరణవార్త విని తాను శోకసముద్రంలో మునిగిపోయానని, ఆయన మృతి తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. మాజీ మంత్రులు కన్నబాబు, వెల్లంపల్లి శ్రీనివాసరావు ఆళ్ల నాని కుటుంబ సభ్యులకు తమ సానుభూతిని ప్రకటిస్తూ ఆయన ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. వైసీపీ విశాఖపట్నం జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆళ్ల నాని భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విశాఖపట్నంలో గుండెపోటుకు గురైన ఆళ్ల నానిని ఆసుపత్రికి తరలించేలోపే ప్రాణాలు విడిచారు. ఏలూరు నియోజకవర్గం నుంచి మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన ఆయన, గత వైసీపీ ప్రభుత్వంలో ఉప ముఖ్యమంత్రిగా, వైద్యారోగ్య శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వహించిన సంగతి తెలిసిందే.

## అసెంబ్లీలో 22పై చర్చ.. రెవెన్యూ శాఖపై సీఎం సమీక్ష

'రాజీవ్ యువ వికాసం' తొలి విడత సాయం అందిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడించారు. మంగళవారం ప్రజాభవన్‌లో ఎస్సీ, ఎస్టీ సంక్షేమంపై ఆయన సమీక్షించారు. రూ. లక్ష లోపు స్వయం ఉపాధి యూనిట్లకు తొలి విడత ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు చెప్పారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకత పాటించాలని ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం అధికారులను ఆదేశించారు. ఎస్సీ గురుకులాల్లో కేంద్రీకృత యంత్రాలతో వంటశాలలు ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. మెకనైజ్డ్ కిచెన్ల ఏర్పాటుకు రూ. 25 కోట్ల నిధుల విడుదల చేస్తున్నట్లు చెప్పారు. 15 రోజుల్లో కేంద్రీకృత వంటశాలలపై కార్యాచరణ సిద్ధం చేయాలని అధికారులకు ఆయన స్పష్టం చేశారు. ఎస్సీ గురుకులాల పూర్వ విద్యార్థుల సమగ్ర డేటాబేస్ రూపొందించాలని సూచించారు. పూర్వ విద్యార్థుల స్థితిగతులపై సీఈఎస్ఎస్‌తో సమగ్ర అధ్యయనం చేపట్టాలని తెలిపారు. స్టడీ సర్కిళ్ల పనితీరుపై వివరణాత్మక నివేదిక ఇవ్వాలని తెలిపారు. ఎస్సీ డిగ్రీ కళాశాలల్లో పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా కొత్త కోర్సులు ప్రవేశపెట్టాలని పేర్కొన్నారు. 26 ఏకలవ్య పాఠశాలల నిర్మాణ ప్రతిపాదనలు కేంద్రానికి పంపినట్లు ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్కకు అధికారులు వివరించారు. ఈ సమీక్షకు మంత్రి అడ్లూరి లక్ష్మణ్, సంక్షేమ శాఖ అధికారులు హాజరయ్యారు.

# కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరమే..

మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకే ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్దేశించిన హద్దులు దాటితే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఇటీవలి పరిణామాలపై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తనకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. "పార్టీ క్రమశిక్షణే అత్యంత ప్రధానం. ఏఐసీసీ నిర్దేశించిన హద్దులు, పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలో ఏమైనా సమస్యలు ఉంటే అంతర్గత వేదికలపై చర్చించుకోవాలని సూచించారు. విషయాలను బహిరంగంగా మాట్లాడి క్రమశిక్షణ ఉల్లంఘిస్తే అధిష్ఠానం ఉపేక్షించదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డితో కలిసి ప్రజా సంక్షేమం విస్తరణ, తెలంగాణలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. తమ మధ్య గ్యాప్ ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతోనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తలకు సైతం పార్టీలో కీలక పదవులు దక్కుతున్నాయని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. పార్టీ కోసం కష్టపడుతున్న ప్రతి ఒక్కరినీ గుర్తిస్తామని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీ ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని నేతలు, కార్యకర్తలు క్రమశిక్షణతో పనిచేయాలని సూచించారు.

## కోర్టులో ట్రంప్ కు ఎదురుదెబ్బ..
# విదేశీ విద్యార్థులు, జర్నలిస్టులకు ఊరట

తిరస్కరణపై అప్పీల్‌కు అవకాశం లేకపోవడం కూడా నిబంధనల్లో ఉంది. ఈ విధానం అమెరికా ఆర్థిక వ్యవస్థ, ఉన్నత విద్యా రంగానికి విపత్తు స్థాయి నష్టం కలిగించే అవకాశం ఉందని న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. దాదాపు 600 ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న సంస్థలు న్యాయస్థానాన్ని ఆశ్రయించాయి. ఉపశమనాన్ని కేవలం పిటిషనర్లకే పరిమితం చేయాలన్న ప్రభుత్వ వాదనను కూడా న్యాయమూర్తి తిరస్కరించారు. వీసా మోసాలను అరికట్టడం, గడువు ముగిసిన తర్వాత కూడా అమెరికాలో ఉండిపోయేవారిని గుర్తించడం సులభతరం చేయడమే కొత్త పరిమితుల ఉద్దేశమని ప్రభుత్వం వాదించింది. అయితే ప్రభుత్వాన్ని విమర్శించే విదేశీ జర్నలిస్టుల వీసా పునరుద్ధరణను అధికారులు నిరాకరించే స్పష్టమైన అవకాశముంది అని న్యాయమూర్తి ఆందోళన వ్యక్తం చేశారు. కొత్త నిబంధనల అసలు ఉద్దేశం జాతీయ భద్రత కంటే విద్యాసంస్థలు, మీడియాపై ప్రభుత్వ నియంత్రణ పెంచడమేనా అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయని తీర్పులో పేర్కొన్నారు.

## మాజీ ప్రధాని షేక్ హసీనా సన్నిహితులు
## ఏడుగురికి మరణశిక్ష.. ఖరారు చేసిన బంగ్లాదేశ్ కోర్టు

చెందిన ఒక కోర్టు మరణశిక్ష విధించింది. 2024లో జరిగిన అల్లర్ల సందర్భంగా ఏడుగురిని నిందితులుగా పరిగణిస్తూ బంగ్లాదేశ్‌కు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్-2 ఈ మరణశిక్ష ఖరారు చేసింది. మానవత్వానికి వ్యతిరేకంగా నిందితులు వ్యవహరించారని జస్టిస్ మొహమ్మద్ నజ్రుల్ ఇస్లాం చౌదరి తీర్పు వెల్లడించారు. 2024లో బంగ్లాదేశ్‌లో షేక్ హసీనా ఆధ్వర్యంలోని అవామీ లీగ్ ప్రభుత్వంపై ఆందోళనకారులు తిరగబడ్డ సంగతి తెలిసిందే. ఆందోళనల్ని అణచివేయడానికి ప్రభుత్వం కఠినంగా వ్యవహరించింది. ఈ సందర్భంగా ప్రభుత్వం అమానవీయంగా వ్యవహరించిందని అక్కడి ప్రతిపక్షాలు, ఆందోళనకారులు అంటున్నారు. ముఖ్యంగా ఏడుగురు నిందితులు సమావేశమై, ఆందోళనల్ని అణచి వేసేందుకు కుట్రలు చేశారని, హింసకు పాల్పడ్డారని వారిపై అభియోగాలు నమోదయ్యాయి. దీనిపై విచారణ జరిపిన కోర్టు ఏడుగురు నిందితులకు మంగళవారం మరణశిక్ష విధించింది. మాజీ ప్రధాని షేక్ హసీనాపై గత ఏడాదే ఇదే అంశంలో అక్కడి కోర్టు మరణశిక్ష విధించింది. ఇప్పుడు ఆమె అనుచరులకు శిక్ష పడింది. తాజాగా శిక్షకు గురైన వారిలో అవామీ లీగ్ పార్టీ ప్రధాన కార్యదర్శి, బంగ్లాదేశ్ మాజీ మంత్రి ఒబైదుల్ ఖాదర్, జాయింట్ సెక్రెటరీ బహవుద్దీన్ నసీమ్, మాజీ సమాచార మంత్రి అలీ అరాఫత్, జూబో లీగ్ చైర్మన్ షేక్ ఫాజిల్ షామ్స్ పరాష్, ఈ సంస్థ జనరల్ సెక్రెటరీ మైనుల్ హొస్సైన్ ఖాన్ నిఖిల్, బంగ్లాదేశ్ ఛాత్రా లీగ్ ప్రెసిడెంట్ సద్దాం హొస్సైన్, జనరల్ సెక్రెటరీ షేక్ వాలి అసిఫ్ ఉన్నారు.

## 22ఏ భూముల సమస్య
# తీవ్ర రూపం దాల్చింది: రఘునందన్ రావు



విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల్లో 22ఏ భూములపై స్పష్టమైన చారిత్రాత్మక నిర్ణయం వస్తుందని ఆశించిన ప్రజలకు నిరాశే మిగిలిందని రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఈ అంశంపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కనీస సన్నాహాలు లేకుండా సభకు వచ్చి అరకొర సమాచారంతో సమాధానం దాటవేసే ప్రయత్నం చేశారని విమర్శించారు. బీఆర్ఎస్ పాలనలో కోటి ఎకరాలకు పైగా భూములను అడ్డగోలుగా 22ఏ జాబితాలో చేర్చిన అధికారులపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నించారు. మంత్రి ప్రతిపాదిస్తున్నట్లు, ఇప్పటివరకు తొలగించామంటున్న 47,440 ఎకరాల వివరాలు ఏ గ్రామంలో ఎక్కడున్నాయో బహిర్గతం చేయాలని, మిగిలిన భూములపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ హైకోర్టు సిట్టింగ్ జడ్జితో కూడిన ప్రత్యేక కమిటీని నియమించి ధరణి, భూభారతి లొసుగుల వల్ల నష్టపోయిన పేదలకు న్యాయం చేయాలని రఘునందన్ రావు కోరారు. ప్రజా సమస్యలపై నిలదీస్తే బీజేపీ, బీఆర్ఎస్ ఒకటేనంటూ రేవంత్ సర్కార్ బురదజల్లే రాజకీయాలు చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే మొదటి కేబినెట్ సమావేశంలోనే భూ సమస్యలకు పరిష్కారం చూపుతామని ఎంపీ స్పష్టం చేశారు.

# కోచింగ్ కేంద్రాలు రాజకీయ కుట్రలకు వేదిక కాకూడదు

మొదటి పేజి తరువాయి

కొన్ని ప్రైవేటు కోచింగ్ సంస్థలు తమ స్వార్థ ప్రయోజనాలకు ఉపయోగించుకుంటున్నట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. అభ్యర్థులపై ఒత్తిడి తీసుకొచ్చి ఆందోళనలు, నిరసనల్లో పాల్గొనేలా ప్రోత్సహిస్తున్న వ్యవహారంపై అధికారులు సీఎంకు వివరించారు. పరీక్షల కోసం శిక్షణ పొందాల్సిన యువతను రాజకీయ కార్యక్రమాల్లోకి లాగడం ఏమాత్రం సమర్థనీయం కాదని ప్రభుత్వం స్పష్టం చేసింది. నిర్దేశిత మార్గదర్శకాలను పాటించాలి: ఆంధ్రప్రదేశ్ కోచింగ్ సంస్థల నియంత్రణా నిబంధనలు2026 ప్రకారం ప్రైవేటు కోచింగ్ కేంద్రాలు తప్పనిసరిగా నిర్దేశిత మార్గదర్శకాలను పాటించాలని సీఎం స్పష్టం చేశారు. ముఖ్యంగా జీవో నెంబరు 9లోని నిబంధనలకు అనుగుణంగానే సంస్థల నిర్వహణ ఉండాలన్నారు. మార్గదర్శకాలను ఉల్లంఘించినట్టు తేలితే సంబంధిత కోచింగ్ సంస్థలపై చట్టపరమైన



చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. నిబంధనల అమలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పకడ్బందీగా జరగాలని సీఎం ఆదేశించారు. ప్రైవేటు కోచింగ్ కేంద్రాల కార్యకలాపాలను అధికారులు పరిశీలిస్తూ మార్గదర్శకాలకు అనుగుణంగా నడుస్తున్నాయో లేదో తనిఖీ చేయాలన్నారు నిబంధనల ఉల్లంఘన, అభ్యర్థులపై అనుచిత ఒత్తిడి వంటి అంశాలు బయటపడితే తక్షణమే చర్యలకు ఉపక్రమించాలని సూచించారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులు ఎలాంటి ఒత్తిళ్లకు లోనుకావద్దని ప్రభుత్వం సూచించింది. తమ కెరీర్, పరీక్షల సన్నద్ధతపైనే పూర్తి దృష్టి పెట్టాలని స్పష్టం చేసింది. కోచింగ్ సంస్థల నుంచి ఏదైనా ఒత్తిడి, ఇబ్బంది లేదా అనుచిత ప్రేరేపణ ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించింది. కోచింగ్ కేంద్రాల ప్రధాన ఉద్దేశం పోటీ పరీక్షలకు అభ్యర్థులను సమర్థవంతంగా సిద్ధం చేయడమేనని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఆ లక్ష్యాన్ని పక్కనబెట్టి సంస్థల యజమానులు తమ వ్యక్తిగత లేదా ఇతర ప్రయోజనాల కోసం అభ్యర్థులను వినియోగిస్తే ఉపేక్షించబోమని హెచ్చరించింది. రాజకీయ కుట్రలు, ఆందోళనలు, నిరసనలకు విద్యార్థులను వాడుకునే ప్రయత్నాలపై చట్టం తన పని తాను చేస్తుందని స్పష్టం చేసింది.

# హోంవర్క్ సున్నా.. ఆరోపణలు వంద.. ఇదే ఆ ఛానల్ పరిస్థితి

మొదటి పేజి తరువాయి

అమలు చేస్తే అక్రమమా? అని ప్రశ్నించారు. ఎనిమిదేళ్లుగా నియామకాలు జరగలేదని నిరుద్యోగుల సంఘం విజ్ఞప్తి చేసిందని తెలిపారు. ఈ ఒక్కసారికి పాత వెయిటేజీ విధానంలో నియామకాలు చేపట్టాలని నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. 52 ప్రకారం మెరిట్, వెయిటేజీ ఆధారంగా నియామక విధానం ఉందన్నారు. డీఎస్సీ మార్కులకు 60, వీఎస్‌కు 10, కాంట్రాక్ట్ సేవలకు 10 మార్కుల వెయిటేజీ కేటాయించినట్లు తెలిపారు. అలాగే సీనియారిటీకి ప్రతి ఏడాదికి 4 మార్కుల చొప్పున వెయిటేజీ ఇవ్వనున్నట్లు చెప్పారు. గరిష్ఠంగా 20 మార్కుల వెయిటేజీ పొందే అవకాశం ఉంటుందన్నారు. తొలుత ఏపీపీఎస్సీ ద్వారా పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని మంత్రి వెల్లడించారు. ఏపీపీఎస్సీకి ప్రస్తుత పని ఒత్తిడి కారణంగా వెయిటేజీ విధానంలో నియామకాలు చేపట్టడం సాధ్యం కాదన్నారు. ద్వారా ఈ ఒక్కసారికి పశుసంవర్ధక శాఖ ద్వారా నియామకాలు చేపట్టనున్నట్లు తెలిపారు. భవిష్యత్ నియామకాలు పరీక్షా విధానంలోనే ఉంటాయని స్పష్టం చేశారు. సాక్షిలో చెప్పినట్టు ప్రస్తుతం డైరెక్టర్‌గా దామోదర్ నాయుడు లేరని అచ్చెన్నాయుడు చెప్పారు. ఒక మహిళా అధికారి ఇన్‌ఛార్జి డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నారని వెల్లడించారు. కనీసం డైరెక్టర్ ఎవరో తెలుసుకోకుండా కథనం రాస్తారా? అంటూ మండిపడ్డారు. 'హోంవర్క్ సున్నా.. ఆరోపణలు వంద.. ఇదే సాక్షి పరిస్థితి' అని విమర్శించారు. ఉద్యోగాలు ఇవ్వడం తమ విధానమని.. ఉద్యోగాలకు అడ్డుపడటం వైసీపీ విధానమని వ్యాఖ్యానించారు. నిరుద్యోగుల భవిష్యత్తుతో



రాజకీయాలు చేయొద్దని వైసీపీకి హితవు పలికారు. యువతకు న్యాయం చేసే విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు.

# యూపీఐ చార్జీలు.. యూఎస్ ఒత్తిడికి కేంద్రం లొంగిందన్న రాహుల్ గాంధీ

మొదటి పేజి తరువాయి



యూపీఐ లావాదేవీలపై చార్జీల వడ్డనకు దారి తీయవచ్చని అన్నారు. డొనాల్డ్ ట్రంప్‌ను సంతోషపెట్టేందుకు అమెరికా సంస్థలకు కేంద్రం ఈ చర్యతో స్వాగతం పలుకుతోందా? అని ప్రశ్నించారు. ' మర్చెంట్ యూపీఐ చెల్లింపులపై ఎమ్‌డీఆర్‌ను ఇకపై విధించే అవకాశం ఉంది. మొత్తం యూపీఐ లావాదేవీల్లో సంఖ్యా పరంగా వీటి (రూ.2 వేలకు పైబడి లావాదేవీలు) వాటా 5 శాతమే అయినప్పటికీ విలువ పరంగా మాత్రం 65 శాతం. వినియోగదారులపై చార్జీలు వద్దని ప్రభుత్వం చెబుతోంది. మరి ఈ లావాదేవీలపై షాపుల వారు చెల్లించే డబ్బులు ఎక్కడి నుంచి వస్తాయి?' అని అన్నారు. యూపీఐ లావాదేవీలపై ఎమ్‌డీఆర్ చార్జీలు విధించకపోవడాన్ని అమెరికన్ కంపెనీలు ఎప్పటి నుంచే వ్యతిరేకిస్తున్నాయని రాహుల్ గాంధీ చెప్పారు. ఈ ఒత్తిడికి తలొగ్గి ఎమ్‌డీఆర్ చార్జీలు విధించేందుకు కేంద్రం కొత్త మార్గం సిద్ధం చేసిందని ఆరోపించారు. 'యూఎస్ డీల్ వలెనే ప్రధాని మోదీ మరోసారి రాజీ పడ్డారు. అమెరికా ఒత్తిడికి లొంగారు' అని అన్నారు. తాము గతంలో హెచ్చరించినట్టుగానే జరిగిందని కాంగ్రెస్ నేత జైరాం రమేశ్ అన్నారు. పేమెంట్స్ అండ్ సెటిల్‌మెంట్స్ సిస్టమ్స్ యాక్ట్ - 2007కు చేసిన సవరణలను పేర్కొన్నారు. రూ.2 వేల పైచిలుకు విలువలగల యూపీఐ లావాదేవీలపై చార్జీలు విధించకుండా స్పష్టమైన రక్షణ ఏదీ కల్పించలేదని చెప్పారు. ఇది చార్జీల విధింపునకు వేదికను సిద్ధం చేయడమేనని వ్యాఖ్యానించారు. భవిష్యత్తులో ఈ రూ.2 వేల పరిమితికి కూడా మార్పులు రావొచ్చని హెచ్చరించారు.

### ఎమ్‌డీఆర్ అంటే..

క్రెడిట్, డెబిట్ కార్డు లావాదేవీల ప్రాసెసింగ్ కోసం షాపుల వారు చెల్లించే ఫీజును మర్చెంట్ డిస్కౌంట్ రేట్ (ఎమ్‌డీఆర్) అని అంటారు. ఎలక్ట్రానిక్ చెల్లింపులకు సంబంధించిన ఉపకరణాలు, నెట్‌వర్క్ మెయింటెనెన్స్, భద్రత కల్పించినందుకు ఈ ఫీజులు విధిస్తారు. వాణిజ్య సంస్థలు చెల్లించే ఈ చార్జీలను బ్యాంకులు, పేమెంట్ నెట్‌వర్క్‌లు (వీసా, మాస్టర్ కార్డు) తీసుకుంటాయి. ప్రస్తుతం భారత్‌లో క్రెడిట్, డెబిట్ కార్డుల చెల్లింపులపై ఎమ్‌డీఆర్ చార్జీలను విధిస్తున్నారు. ఇవి ఆయా వాణిజ్య సంస్థలే చెల్లిస్తున్నాయి. రూపే డెబిట్ కార్డు ఎమ్‌డీఆర్ చార్జీలకు సంబంధించి ప్రభుత్వం సబ్సిడీ చెల్లిస్తోంది. అయితే, యూపీఐ సేవలపై మాత్రం ప్రస్తుతం ఎలాంటి చార్జీలు లేవు. డిజిటల్ చెల్లింపులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

# ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు.. కాంగ్రెస్ ఓటమి

మొదటి పేజి తరువాయి

రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. వారిని చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వాములుగా చూస్తామని కవిత చెప్పారు. ఉద్యోగులను గౌరవించేలా, వారు సంతోషంగా పనిచేసేలా తమ ప్రభుత్వం విధానాలు రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయులు ఉద్యోగం



కన్నా ఉద్యమానికే ప్రాధాన్యం ఇచ్చి పోరాడారని కవిత గుర్తు చేశారు. రాష్ట్రంలో 630 మండలాలకు కేవలం ఎనిమిది మంది పర్మినెంట్ మండల విద్యాధికారులు (ఎంఈవోలు) ఉండటం విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత, నాణ్యమైన విద్య అందాలంటే బలమైన యంత్రాంగం అవసరమని అన్నారు. విద్యార్థుల వివరాలు, రిపోర్టుల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్న పాఠశాలల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. ఉద్యోగుల సహకారం లేకుండా ప్రభుత్వం ఏ కార్యక్రమాన్నీ సమర్థంగా అమలు చేయలేదని కవిత అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కూడా ఆశించిన స్థాయిలో లేదని విమర్శించారు. మైకుల ముందు ఎన్ని గొప్పలు చెప్పినా పెన్షన్లు, యూరియా, రైతులకు విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల ముందు పీఆర్సీ, డీఏలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు వాటిపై స్పందించలేదని అన్నారు.

# ప్రభుత్వ కార్యాలయాల్లో ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాల ఫలితం

**5 ఏళ్లలో 24.20 లక్షల ప్రదేశాల్లో శుభ్రతా చర్యలు**

**- స్క్రాప్ విక్రయాల ద్వారా రూ.5,102.91 కోట్ల ఆదాయం**

ఢిల్లీ : ప్రభుత్వ కార్యాలయాల్లో పనికిరాకుండా సామగ్రిని తొలగించడం, ఖాళీ స్థలాలను వినియోగంలోకి తీసుకురావడం, పెండింగ్ పనులను తగ్గించడం లక్ష్యంగా కేంద్రం చేపడుతున్న ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలు మంచి ఫలితాలు ఇచ్చాయి. గత ఐదేళ్లలో ప్రభుత్వ కార్యాలయాల్లోని స్క్రాప్ ను విక్రయించడం ద్వారా కేంద్రానికి ఏకంగా రూ.5,102.91 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలిపింది. 2021 నుంచి ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమాలను కేంద్రం వరుసగా నిర్వహిస్తోంది. ఇప్పటివరకు ఐదు వార్షిక విడతలతో పాటు, జులై 2026 వరకు ప్రతి నెలా నిర్వహించిన సెక్రటేరియట్ సంస్కరణల పర్యవేక్షణ కార్యక్రమాలను కలిపి 24.20 లక్షలకు పైగా ప్రదేశాల్లో చర్యలు చేపట్టారు. ప్రభుత్వ కార్యాలయాల్లో అవసరం లేని పాత వస్తువులు, పనికిరాని సామగ్రి, స్క్రాప్‌ను గుర్తించి తొలగించడంతో పాటు, పాత రికార్డులు, ఫైళ్లను కూడా పరిశీలిస్తున్నారు. ఈ ప్రక్రియలో 180.48 లక్షలకు పైగా ఫైళ్లను తొలగించడం లేదా మూసివేయడం జరిగింది. దీంతో కార్యాలయాల్లో రికార్డుల నిర్వహణ సులభతరమవడంతో పాటు, వినియోగానికి పనికొచ్చే స్థలం అందుబాటులోకి వచ్చింది.

### ఐదో విడతలో రూ.833 కోట్లకు పైగా

ప్రత్యేక పారిశుద్ధ్య ప్రచారంలో ఐదో విడతలోనే గణనీయమైన ఫలితాలు సాధించినట్లు సిబ్బంది వ్యవహారాల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఈ దశలో 11.6 లక్షల ప్రదేశాలను పరిశీలించి శుభ్రతా చర్యలు చేపట్టారు. దాదాపు 29.52 లక్షల ఫైళ్లను తొలగించారు. పాత సామగ్రి, స్క్రాప్‌ను తొలగించడం ద్వారా ఏకంగా 233.75 లక్షల చదరపు అడుగుల కార్యాలయ స్థలం ఖాళీ అయింది. స్క్రాప్ విక్రయాల ద్వారా ఈ ఒక్క విడతలోనే సుమారు రూ.833.92 కోట్ల ఆదాయం వచ్చినట్లు సిబ్బంది మంత్రిత్వ శాఖ వెల్లడించింది.

### ఆరో విడతకు రంగం సిద్ధం

ఇదే కార్యక్రమాన్ని మరింత విస్తరించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఆరో విడతకు సిద్ధమవుతోంది. అక్టోబర్ 2 నుంచి 31 వరకు స్పెషల్ క్యాంపెయిన్ 6 నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం పురోగతిని ఎప్పటికప్పుడు తెలుసుకునేందుకు ప్రత్యేక ఆన్‌లైన్ పోర్టల్‌ను కేంద్ర సిబ్బంది వ్యవహారాల సహాయ మంత్రి జితేంద్ర సింగ్ బుధవారం ప్రారంభించనున్నారు. అయితే ప్రధాన ప్రచారానికి



ముందుగానే సెప్టెంబర్ 16 నుంచి 30 వరకు సన్నాహక దశను చేపట్టనున్నారు. ఈ సమయంలో వివిధ మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వ విభాగాలు తమ కార్యాలయాల్లో పెండింగ్‌లో ఉన్న అంశాలను గుర్తిస్తాయి.

### ముందుగానే కార్యాచరణ ప్రణాళిక

సన్నాహక దశలో కార్యాలయాల్లో పెండింగ్ పనులు రికార్డులు, అవసరం లేని సామగ్రిని వర్గీకరించనున్నారు. క్షేత్రస్థాయి సిబ్బందిని కార్యక్రమంలో భాగస్వాములను చేయడం, ప్రచారం నిర్వహించాల్సిన ప్రదేశాలను ఖరారు చేయడం, పాత రికార్డులను సమీక్షించడం వంటి చర్యలు చేపడతారు. అదేవిధంగా కార్యాలయాల్లో అందుబాటులో ఉన్న స్థలాన్ని మెరుగ్గా వినియోగించుకునేందుకు స్పేస్ మేనేజ్‌మెంట్ ప్రణాళిక రూపొందించనున్నారు. గుర్తించిన స్క్రాప్‌ను సకాలంలో తొలగించేందుకు చర్యలు తీసుకుంటారు.

### 84 మంత్రిత్వ శాఖలు, విభాగాల్లో సమీక్ష

క్యాంపెయిన్ -6లో భాగంగా కేంద్రంలోని మొత్తం 84 మంత్రిత్వ శాఖలు, విభాగాలకు చెందిన నోడల్ అధికారులు, ప్రజా ఫిర్యాదుల నోడల్ అధికారులు, అప్పీలేట్ అథారిటీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించనున్నారు. పరిపాలనా సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగం (డీఏఆర్ పీజీ), తపాలా, బొగ్గు, గనులు, పాఠశాల విద్యఅక్షరాస్యత విభాగాల కార్యదర్శులు ఈ కార్యక్రమంలో అధికారులను ఉద్దేశించి మాట్లాడనున్నారు. ఆరో విడత ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం కేవలం దిల్లీలోని కేంద్ర కార్యాలయాలకే పరిమితం కాదు. అన్ని కేంద్ర మంత్రిత్వ శాఖలు, విభాగాలు, వాటి కార్యాలయాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న అవుట్‌స్టేషన్ కార్యాలయాల్లోనూ అమలు చేయనున్నారు. విదేశాల్లోని భారత రాయబార కార్యాలయాలు, మిషన్లు కూడా ఈ కార్యక్రమంలో భాగస్వాములు కానున్నాయి. క్యాంపెయిన్‌లో భాగంగా అమలు చేసిన వినూత్న విధానాలు, విజయవంతమైన నమూనాలను గుర్తించి ఇతర కార్యాలయాలకు అందుబాటులోకి తీసుకురానున్నారు. డిసెంబర్ 19 నుంచి 25 వరకు నిర్వహించనున్న గుడ్ గవర్నెన్స్ వీక్‌లో ఈ ఉత్తమ విధానాలను ప్రదర్శించనున్నారు.

# ఈ నెల 19న కోదాడలో జాబ్ మేళా.. యువత సద్వినియోగం చేసుకోవాలి

**యువతీ యువకులకు గొప్ప అవకాశం.. హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు**



(హుజూర్‌నగర్ మండలం) సెప్టెంబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు, ఎస్ఐ చలికంటి నరేష్, హుజూర్‌నగర్ రూరల్ ఎస్ఐ హనుమాన్ నాయక్ మాట్లాడుతూ ఈ నెల 19న కోదాడలోని సీసీ రెడ్డి విద్యానిలయంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను యువతీ యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విద్యార్హతలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు పొందేందుకు ఈ జాబ్ మేళా మంచి అవకాశమని, నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో హాజరై అవకాశాలను వినియోగించుకోవాలని సూచించారు.

# జాబ్ మేళాల పేరుతో నిరుద్యోగులను మోసం చేస్తున్నారు

**కాంగ్రెస్ జాబ్ క్యాలెండర్ కాదు.. జాబ్‌లెస్ క్యాలెండర్: బొల్లం మల్లయ్య యాదవ్**

(కోదాడ మండలం) సెప్టెంబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్ :
కోదాడలో మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ మాట్లాడుతూ జాబ్ మేళాలకు తాము వ్యతిరేకం కాదని, వాటి పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న ప్రచారాన్ని మాత్రమే వ్యతిరేకిస్తున్నామని అన్నారు. ఎన్నికల ముందు ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై హామీలు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేట్ ఉద్యోగాలను చూపిస్తూ నిరుద్యోగులను పక్కదారి పట్టిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు, కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. హుజూర్‌నగర్‌లో నిర్వహించిన జాబ్ మేళాల్లో ఎంతమంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు, ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయి, ఎంతమంది ఉద్యోగాల్లో చేరారో పూర్తి వివరాలతో శ్వేతపత్రం విడుదల చేయాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కోరారు.



# శ్రీనగర్ కాలనీలో ఘనంగా వినాయక పూజా కార్యక్రమం

**19వ వార్డులో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు.. భారీగా పాల్గొన్న భక్తులు**


(హుజూర్‌నగర్ మండలం) సెప్టెంబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :హుజూర్‌నగర్ పట్టణంలోని శ్రీనగర్ కాలనీలో టీం 19 ఆధ్వర్యంలో రెండో రోజు వినాయక పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వినాయకునికి ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. 19వ వార్డు కౌన్సిలర్ వల్లపుదాసు కృష్ణ గౌడ్, పొనుగుపాటి సత్యనారాయణ, శాఖమూరి రవి, షేక్ సైదా మేస్త్రి, సయ్యద్ రఫీ, శాఖమూరి విజయ, వల్లపుదాసు ఎల్లమ్మ, వనజ, గండు నాగలక్ష్మి, సీత, సూరజ్, జ్యోతి, వల్లపుదాసు రమేష్, షేక్ నాగుల్ మీరా తదితరులు పాల్గొన్నారు. కాలనీ మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకున్నారు.



# పాతబస్తీ యాదవ్ బజార్ గణేష్ మండపాన్ని పరిశీలించిన ఎస్ఐ నరేష్

**ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించాలి.. పోలీసుల సూచనలు పాటించాలి**

(హుజూర్‌నగర్ మండలం) సెప్టెంబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :హుజూర్‌నగర్ పట్టణంలోని పాతబస్తీ యాదవ్ బజార్‌లో ఏర్పాటు చేసిన గణేష్ మండపాన్ని సోమవారం రాత్రి ఎస్ఐ నరేష్ పరిశీలించారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా మండప నిర్వాహకులతో మాట్లాడి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించాలని సూచించారు. పోలీసు శాఖ నిబంధనలు, సూచనలు తప్పనిసరిగా పాటిస్తూ ఉత్సవాల ముగింపు వరకు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బానోతు వెంకటేశ్వర్లు, గోలి శంభయ్య, మండప నిర్వాహకులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.






# చింతగూడెంలో యశోద ఆస్పత్రి ఉచిత వైద్య శిబిరం విజయవంతం

**200 మందికి పైగా ఉచిత వైద్య పరీక్షలు.**
**. గ్రామస్తులకు వైద్య సేవలు**

(గుర్రంపోడు మండలం), సెప్టెంబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, దోటి శ్రీను, మండల ప్రతినిధి :గుర్రంపోడు మండలం చింతగూడెం (శాభాజీపురం) గ్రామంలో యశోద ఆస్పత్రి మలక్‌పేట ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు, గ్రామ సర్పంచ్ గంగలి కృష్ణ యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన శిబిరంలో 200 మందికి పైగా బీపీ, షుగర్, ఈసీజీ, కంటి, సాధారణ వైద్య పరీక్షలు ఉచితంగా చేయించుకున్నారు. గ్రామ ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు గంగలి కృష్ణ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, ఆస్పత్రి సిబ్బంది, గ్రామ పెద్దలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# తండా గడపకు గ్రామపంచాయతీ హక్కు తెచ్చిన నాయకుడు కేసీఆర్

**గిరిజనుల ఆత్మగౌరవానికి అండగా నిలిచిన బీఆర్ఎస్.. హన్మంతు నాయక్**



(త్రిపురారం మండలం), సెప్టెంబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్ :త్రిపురారం మండలంలోని లోక్యతండ గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ దానవత్ హన్మంతు నాయక్ మాట్లాడుతూ తండాలను గ్రామపంచాయతీలుగా మార్చి గిరిజనుల అభివృద్ధికి బాటలు వేసిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. గిరిజనులకు 10 శాతం రిజర్వేషన్ కల్పించి వారి హక్కులు, ఆత్మగౌరవానికి అండగా నిలిచారని పేర్కొన్నారు. ఈ నెల 17న ప్రతి తండాలో గ్రామపంచాయతీ హక్కు, తండాల అభివృద్ధి కోసం కేసీఆర్ చేసిన కృషిని ప్రజలకు వివరించేలా కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు

# నీలయిగూడెంలో నెమాని శ్రీనివాస్ మృతి.. నివాళు లర్పించిన నాయకులు

**పార్థివదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనుముల శ్రీనివాస్ రెడ్డి, ముడిమల్ల బుచ్చిరెడ్డి**



(త్రిపురారం మండలం) సెప్టెంబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్ :త్రిపురారం మండలం నీలయిగూడెం గ్రామానికి చెందిన నెమాని శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందడంతో ఆయన పార్థివదేహానికి మాజీ ఎంపీపీ సలహాదారు అనుముల శ్రీనివాస్ రెడ్డి, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ముడిమల్ల బుచ్చిరెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బిట్టు రవికుమార్, గడ్డం కోటయ్య, డాక్టర్ సత్యనారాయణ, కసిరెడ్డి బాలసైదిరెడ్డి, గుడిపాటి సైదులు, హనుమయ్య, వల్లపురెడ్డి శ్రీనివాస్ రెడ్డి, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



(సంగారెడ్డి మండలం) ప్రజా న్యూస్ నెట్వర్క్ సెప్టెంబర్ 15 వినాయక చవితి సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ఆధ్వర్యంలో రామ్ మందిర్, వివేకానంద యూత్ అసోసియేషన్, చైతన్య యువజన సంఘం, ఐబీ యూత్ కాంగ్రెస్, భరత్ సాయి రెడ్డి యువసేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాల్లో తొలి రోజు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో జగ్గారెడ్డి కుటుంబ సభ్యులు జయారెడ్డి, గుణ చైతన్య రెడ్డి దంపతులు, భరత్ సాయి రెడ్డి--పాలక్ పటేల్, నిర్మలా జగ్గారెడ్డి తదితరులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు ప్రాంతాల్లో భక్తులతో కలిసి జగ్గారెడ్డి గణేష్ ఉత్సవాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి సంగారెడ్డి ప్రజలతో పాటు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రజలకు వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు. విఘ్నేశ్వరుని ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా వినాయక చవితి వేడుకలు



(సంగారెడ్డి మండలం) ప్రజా న్యూస్ నెట్వర్క్ సెప్టెంబర్ 15 సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు ...
క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారికి పుష్పాలు సమర్పించి ఆశీర్వాదం పొందారు....
ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారి కామెంట్స్ ...
ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు ...
విఘ్నాలను తొలగించే విఘ్నేశ్వరుడి ఆశీస్సులతో ప్రజలందరి జీవితాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి, సౌభాగ్యం నెలకొనాలి...వినాయక చవితి పర్వదినాన్ని భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని, పర్యావరణ పరిరక్షణలో భాగంగా మట్టి వినాయక విగ్రహాలను ప్రోత్సహించాలి...ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీహరి, చింత సాయినాథ్, కొండల్ రెడ్డి, విఠల్ , జీవీ శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి, ఆంజనేయులు , శ్రవణ్ రెడ్డి, హరి ప్రసాద్, రవి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, క్యాంపు కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సీఎం పర్యటన ఏర్పాట్లపై ఉన్నతస్థాయి సమీక్ష...




విశాఖపట్నం సెప్టెంబర్ 15 : ప్రజా న్యూస్ నెట్వర్క్, విశాఖపట్నం స్టాఫ్ రిపోర్టర్, పీ.ఎం. నాయుడు. విశాఖపట్నం: ఈ నెల 19న ఆంధ్ర విశ్వవిద్యాలయం ఇంజినీరింగ్ గ్రౌండ్స్‌లో జరగనున్న ముఖ్యమంత్రి పర్యటన, ఎస్ఏఎస్ఏ, ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమాల ఏర్పాట్లపై విశాఖపట్నం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభుత్వ విప్ గణబాబు పాల్గొన్నారు. జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి డోలా వీరాంజనేయ స్వామి, ఎంపీ శ్రీ భరత్ వర్చువల్‌గా హాజరయ్యారు. ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు ప్రత్యక్షంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి వచ్చే లబ్ధిదారులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వసతులు, తాగునీరు, ట్రాఫిక్ నియంత్రణ, బందోబస్తు ఏర్పాట్లను పకడ్బందీగా పూర్తి చేయాలని అధికారులతో చర్చించారు.

# కోదాడలో మెగా జాబ్ మేళాకు భారీ ఏర్పాట్లు

**వేలాది ఉద్యోగ అవకాశాలు.. సెప్టెంబర్ 19న నిరుద్యోగ యువతకు సువర్ణ అవకాశం**



(కోదాడ మండలం) సెప్టెంబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్ :
కోదాడ పట్టణంలోని సీసీ రెడ్డి కాన్వెంట్‌లో ఈ నెల 19న నిర్వహించనున్న మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని మంత్రి కెప్టెన్ నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి కోరారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి వారి భవిష్యత్తుకు భరోసా కల్పించాలనే లక్ష్యంతో నిర్వహిస్తున్న ఈ జాబ్ మేళాలో సుమారు 200 నుంచి 300 కంపెనీలు పాల్గొని వేలాది ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు తెలిపారు. ఇంజినీరింగ్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటీఐ విద్యార్థులతో పాటు చివరి సంవత్సరం విద్యార్థులు, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని తప్పక సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సూర్యాపేట, ఉమ్మడి నల్గొండ, పొరుగు ఖమ్మం జిల్లాల యువత కూడా పెద్ద సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. అభ్యర్థులు ముందుగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకుని జాబ్ మేళాకు హాజరై తమ అర్హతకు తగిన ఉద్యోగ అవకాశాలను పొందాలని ఉత్తమ్ కుమార్ రెడ్డి, పద్మావతి సూచించారు. యువత ఉపాధికి పెద్దపీట వేస్తూ నిర్వహిస్తున్న ఈ మెగా జాబ్ మేళాను విజయవంతం చేయాలని వారు కోరారు.

# న్యాయవాద వృత్తిలో ఉన్నతంగా రాణించాలి

**బాలకృష్ణ, సోనీకి ఘన సన్మానం.. మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్ష**

(హుజూర్‌నగర్ మండలం) సెప్టెంబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన సీనియర్ న్యాయవాది కుక్కడపు బాలకృష్ణ అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా, యరగాని సోనీ నాంపల్లి కోర్టులో సేవలందిస్తూ కాళోజీ నంది అవార్డు అందుకున్న సందర్భంగా మాజీ పీఏసీఎస్ చైర్మన్ యరగాని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున్ మాట్లాడుతూ అవసరమైన వారికి న్యాయ సేవలు అందిస్తూ వృత్తిలో ఉన్నతంగా రాణించాలని, మరిన్ని ఉన్నత పదవులు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జక్కుల నాగేశ్వరరావు, వీరారెడ్డి, కౌన్సిలర్లు, నాయకులు, రామ్‌నగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌దే

**-కాంగ్రెస్ హామీలకే పరిమితం కాకుండా గిరిజనుల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి**

**-- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**





దేవరకొండ, సెప్టెంబర్ 15.రిపోర్టర్ జెట్టి శంకర్ యాదవ్ ప్రజా న్యూస్‌తెలంగాణలో గిరిజన తండాలు, గూడేలకు ప్రత్యేక గ్రామ పంచాయతీ హోదా కల్పించి, గిరిజనులకు స్వపరిపాలనను అందించిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారిదేనని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.మంగళవారం దేవరకొండ పట్టణంలోని పార్టీ కార్యాలయంలో జరిగిన దేవరకొండ నియోజకవర్గ నా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ .....గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గారిది అని ఆయన అన్నారు.2018లో కేసీఆర్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 4,383 కొత్త గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయగా, సుమారు 3,146 తండాలు, గూడేలు స్వతంత్ర గ్రామ పంచాయతీలుగా అప్‌గ్రేడ్ అయ్యాయని తెలిపారు. 500కు పైగా జనాభా కలిగి, అప్పటికే ఉన్న గ్రామ పంచాయతీ కేంద్రానికి 1.5 కిలోమీటర్లకు పైగా దూరంలో ఉన్న తండాలు, గూడేలు, ఆవాసాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా గుర్తించినట్లు పేర్కొన్నారు.తండా గ్రామ పంచాయతీగా మారడంతో గిరిజనులకు సొంత సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పంచాయతీ కార్యాలయం, నిధులు, స్థానిక అభివృద్ధిపై నిర్ణయాధికారం లభించిందన్నారు. 3,146 మంది సర్పంచులు, 24,682 మంది వార్డు సభ్యులు స్థానిక ప్రజాప్రతినిధులుగా ఏర్పడి గ్రామస్థాయి పరిపాలనలో గిరిజనులకు భాగస్వామ్యం కల్పించారని ఆయన తెలిపారు.ప్రత్యేక గ్రామ పంచాయతీల ద్వారా అంతర్గత రహదారులు, వీధి దీపాలు, తాగునీరు, డ్రైనేజీ, పారిశుధ్యం తదితర మౌలిక వసతులపై స్థానికంగా నిర్ణయాలు తీసుకునే అవకాశం ఏర్పడిందన్నారు. తండాలు పెద్ద గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న సమయంలో ఎదురైన పరిపాలనా నిర్లక్ష్యానికి ఇది శాశ్వత పరిష్కారం చూపిన సంస్కరణ అని రవీంద్ర కుమార్ అన్నారు.కేసీఆర్ ప్రభుత్వం గిరిజనుల అభివృద్ధికి ప్రత్యేకంగా చట్టబద్ధత కల్పించిందని తెలిపారు. 2022--23లో రూ.13,412.63 కోట్లు, 2023--24లో రూ.15,232.62 కోట్లకు నిధులను పెంచినట్లు పేర్కొన్నారు.గిరిజన రైతులకు సాగుభూముల అభివృద్ధి కోసం గిరి వికాసం పథకం ద్వారా వేలాది మంది రైతులకు ప్రయోజనం కల్పించారని తెలిపారు.గిరిజన విద్యార్థుల కోసం నూతన గురుకులాలు, ఆశ్రమ పాఠశాలలు, కోచింగ్, వంటి కార్యక్రమాలను చేపట్టడంతో పాటు, గిరిజన యువతకు ఉపాధి అవకాశాల కోసం కార్యక్రమాలను అమలు చేసినట్లు రవీంద్ర కుమార్ వివరించారు.2023 ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ గిరిజనుల కోసం అనేక హామీలు ఇచ్చిందని, వాటి అమలుపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు.ప్రతి గూడెం, తండా గ్రామ పంచాయతీకి ఏటా రూ.25 లక్షలు కేటాయిస్తామని, కొత్త గిరిజన కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఒక్కో కార్పొరేషన్‌కు రూ.500 కోట్ల చొప్పున నిధులు ఇస్తామని, కొత్త లు ఏర్పాటు చేస్తామని, గిరిజన విద్యార్థులకు విద్యా జ్యోతులు అందిస్తామని, ప్రతి మండలంలో రెసిడెన్షియల్ పాఠశాల ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ హామీలు ఇచ్చిందన్నారు.హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని అమలు చేయకుండా గిరిజనులను మోసం చేయడం సరికాదని ఆయన అన్నారు.తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడం కేవలం పరిపాలనా మార్పు కాదని, గిరిజనులకు ఆత్మగౌరవం, స్వపరిపాలన, అభివృద్ధిలో భాగస్వామ్యం కల్పించిన చారిత్రాత్మక నిర్ణయమని రవీంద్ర కుమార్ పేర్కొన్నారు.కేసీఆర్ ప్రభుత్వం గిరిజనుల కోసం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేసే వరకు బీఆర్ఎస్ ప్రజల తరఫున పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేతావత్ బిల్యా నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు రామావత్ దాస్రూ నాయక్, రెడ్డి,వెల్లుగురి వల్లపు రెడ్డి, జార్పుల లోక్య నాయక్, కౌన్సిలర్ కేతవత్ రుప్లా నాయక్,రమావత్ రమేష్, రామావత్ మోహన్ కృష్ణ, ఇస్లావాత్ అభిషేక్, కేతవత్ శంకర్ నాయక్, కేతవత్ రవీందర్ తదితరులు ఉన్నారు.

# రాజానగరంలో వినాయక ఉత్సవాలకు భక్తుల హాజరు

**-ప్రత్యేక పూజలు, అభిషేకాలతో కొనసాగిన వేడుకలు..**

**భజనలు, కోలాటాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం**





పాయకరావుపేట, సెప్టెంబర్ 15 ప్రజా న్యూస్ నెట్వర్క్: అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం రాజానగరం గ్రామంలో వినాయక చవితి వేడుకలు కొనసాగుతున్నాయి. గ్రామంలో ఏర్పాటు చేసిన గణనాథుడి మండపం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. శ్రీశ్రీశ్రీ నూకలమ్మ గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఉత్సవాల నిర్వహణ జరుగుతోంది. గ్రామ మాజీ సర్పంచ్ పెనుమత్స అప్పలరాజు, మాజీ ఎంపీటీసీ నాగరత్నం ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. వినాయకుడికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించిన అనంతరం భక్తులు వివిధ నైవేద్యాలను సమర్పించారు. అరటి పండ్లు, ఉండ్రాళ్లు, పులిహోర తదితరాలను గణనాథుడికి నివేదించి మొక్కులు చెల్లించుకున్నారు.ఉత్సవాల కోసం ఏర్పాటు చేసిన మండపాన్ని పూలమాలలు, మామిడి తోరణాలు, విద్యుత్ దీపాలతో అలంకరించారు. భక్తులు పూజల్లో పాల్గొనడంతో పాటు భజనలు, కోలాటాల్లోనూ పాల్గొన్నారు.గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు వేడుకలకు హాజరయ్యారు. ఉత్సవాల నిర్వహణలో గ్రామ కమిటీ సభ్యులతో పాటు యువకులు సహకరిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు

# ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు.. కాంగ్రెస్ ఓటమి ఖాయం:



**ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పెట్టుకున్న ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు** . వారిని చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని వ్యాఖ్యానించారు.తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వాములుగా చూస్తామని కవిత చెప్పారు. ఉద్యోగులను గౌరవించేలా, వారు సంతోషంగా పనిచేసేలా తమ ప్రభుత్వం విధానాలు రూపొందిస్తుందని తెలిపారు.తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయులు ఉద్యోగం కన్నా ఉద్యమానికే ప్రాధాన్యం ఇచ్చి పోరాడారని కవిత గుర్తు చేశారు. రాష్ట్రంలో 630 మండలాలకు కేవలం ఎనిమిది మంది పర్మినెంట్ మండల విద్యాధికారులు (ఎంఈవోలు) ఉండటం విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత, నాణ్యమైన విద్య అందాలంటే బలమైన యంత్రాంగం అవసరమని అన్నారు.విద్యార్థుల వివరాలు, రిపోర్టుల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్న పాఠశాలల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు.ఉద్యోగుల సహకారం లేకుండా ప్రభుత్వం ఏ కార్యక్రమాన్నీ సమర్థంగా అమలు చేయలేదని కవిత అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కూడా ఆశించిన స్థాయిలో లేదని విమర్శించారు. మైకుల ముందు ఎన్ని గొప్పలు చెప్పినా పెన్షన్లు, యూరియా, రైతులకు విద్యుత్ అందించడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. ఎన్నికల ముందు పీఆర్సీ, డీఏలు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం ఇప్పటివరకు వాటిపై స్పందించలేదని అన్నారు.

# రైలు కింద చిక్కుకున్న ప్రయాణికుడిని కాపాడిన చంద్రరావు

**-తుని రైల్వే స్టేషన్ సమీపంలో ఘటన..**

**ప్రమాదాన్ని గమనించి వెంటనే స్పందించిన ఎలమంచిలి రూరల్ హెడ్ కానిస్టేబుల్**



తుని, సెప్టెంబర్ 15 ప్రజా న్యూస్ నెట్వర్క్:
తుని రైల్వే స్టేషన్ సమీపంలో ప్రమాదానికి గురైన ఓ ప్రయాణికుడిని ఎలమంచిలి రూరల్ హెడ్ కానిస్టేబుల్ హెచ్‌సీ-496 చంద్రరావు సకాలంలో స్పందించి రక్షించారు. కదులుతున్న రైలు కిందకు వెళ్లిన ప్రయాణికుడిని సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.

విశాఖపట్నం నుంచి అలప్పీకి వెళ్తున్న ధన్‌బాద్ ఎక్స్‌ప్రెస్ తుని రైల్వే స్టేషన్ వద్ద నెమ్మదిగా కదులుతున్న సమయంలో ఈ ఘటన జరిగింది. రైలు ఎక్కేందుకు ప్రయత్నించిన ఓ ప్రయాణికుడు అదుపుతప్పి రైలు లోపల పడిపోయాడు. దీంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి.

ప్రమాదం జరిగిన సమయంలో అక్కడున్న పలువురు ఘటనను తమ మొబైల్ ఫోన్లలో చిత్రీకరించినప్పటికీ వెంటనే స్పందించలేదు. అదే రైలులో ప్రయాణిస్తున్న ఎలమంచిలి రూరల్ హెడ్ కానిస్టేబుల్ చంద్రరావు పరిస్థితిని గమనించి ఆలస్యం చేయకుండా ముందుకు వచ్చారు.

రైలు నుంచి దిగిన చంద్రరావు ధన్‌బాద్ ఎక్స్‌ప్రెస్ రైలు చక్రాల కిందకు వెళ్లి ప్రమాదంలో చిక్కుకున్న ప్రయాణికుడిని బయటకు తీసుకువచ్చారు. దీంతో అతడికి మరింత ప్రమాదం జరగకుండా కాపాడగలిగారు.

ప్రమాద సమయంలో చంద్రరావు చూపిన స్పందన, సాహసాన్ని పలువురు అభినందించారు. ఆపదలో ఉన్న వ్యక్తికి సాయం చేయడంలో ఆయన చూపిన సేవా దృక్పథాన్ని పలువురు ప్రశంసించారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో మహిళకు 6 నెలల జైలు

**-మఠంపల్లి పోలీసుల కేసులో తీర్పు.. రూ.1,000 జరిమానా**

(మఠంపల్లి మండలం) సెప్టెంబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :మఠంపల్లి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో నల్లగొండ ప్రత్యేక కోర్టు తీర్పు వెలువరించింది. కేసులో ఏ2 నట్టువా కోటేశ్వరిని ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టంలోని సంబంధిత సెక్షన్ల కింద దోషిగా నిర్ధారించి 6 నెలల సాధారణ జైలు శిక్షతో పాటు రూ.1,000 జరిమానా విధించింది. జరిమానా చెల్లించని పక్షంలో అదనంగా 15 రోజుల జైలు శిక్ష అనుభవించాలని కోర్టు ఆదేశించింది. ఏ1 నట్టువా అమరేందర్‌ను కేసులోని సంబంధిత సెక్షన్ల నుంచి నిర్దోషిగా విడుదల చేసింది.

# కోదాడ మెగా జాబ్ మేళా ఏర్పాట్ల పరిశీలన

**సీసీ రెడ్డి కాన్వెంట్‌లో ఏర్పాట్లపై ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, కలెక్టర్, ఎస్పీ సమీక్ష**



(కోదాడ మండలం) సెప్టెంబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్ :
కోదాడలోని సీసీ రెడ్డి కాన్వెంట్‌లో ఈ నెల 19న నిర్వహించనున్న మెగా జాబ్ మేళా ఏర్పాట్లను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ నరసింహ పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులు, ఏజెన్సీలతో సమీక్ష నిర్వహించి జాబ్ మేళాకు వచ్చే నిరుద్యోగ యువతకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

# జాబ్ మేళాపై హుజూర్‌నగర్‌లో ఆటో ద్వారా విస్తృత ప్రచారం


**యువతీ యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి.. పోలీసుల అవగాహన**




(హుజూర్‌నగర్ మండలం) సెప్టెంబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్, షేక్ అబ్దుల్ రజాక్, జిల్లా ప్రతినిధి :హుజూర్‌నగర్ పట్టణంలో ఈ నెల 19న కోదాడలోని సీసీ రెడ్డి విద్యానిలయంలో నిర్వహించనున్న మెగా జాబ్ మేళాపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఆటో ద్వారా మైక్ ప్రచారం నిర్వహించారు. ఎస్ఐ చలికంటి నరేష్ ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారంలో జాబ్ మేళా వివరాలను యువతీ యువకులకు తెలియజేస్తూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఐ చరమంద రాజు పర్యవేక్షణలో ప్రచారం కొనసాగింది.

# వేపలమాదవరం గ్రామంలో ఘనంగా వినాయక వేడుకలు

**ఐదేళ్లుగా వైభవంగా ఉత్సవాలు.. ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో నిర్వహణ**



(మెల్లచెరువు మండలం) సెప్టెంబర్ 15, ప్రజా న్యూస్ నెట్‌వర్క్ :
మెల్లచెరువు మండలం వేపలమాదవరం గ్రామంలో ఛత్రపతి శివాజీ యూత్ ఆధ్వర్యంలో గత ఐదేళ్లుగా కళ్యాణ మండపం వద్ద వినాయక వేడుకలను వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ ఏడాది వినాయక విగ్రహాన్ని బోగాల కార్తీక్ రెడ్డి అందజేయగా, కమిటీ సభ్యులు బాలు, రాకేష్, పవన్, చరణ్, శామ్, నాగచైతన్య, కృష్ణ, గోపి, సింహాద్రి, శశాంక్ రెడ్డి, గ్రామ పెద్దల సహకారంతో ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.